ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 14-12-1975

బుజ్జి

"సర్...సర్. మా బుజ్జిగాడు ఏడుస్తున్నారు సార్..." ఎంత కంగారుతో వచ్చాడో దానికి రెట్టింపు తొందరతో చెబుతున్న డాక్టర్ రావు మాటలు వినీ వినిపిస్తూ 'ఏ మైంది' అన్నట్టు అతని కళ్ళలోకి చూస్తూ.

"మా బుజ్జి-మా బుజ్జి-బుజ్జిగాడు..." రావు ఎందుకో భయంతో గొంతుదాటి పడిపోయి, చెప్పవలసిన విషయాన్ని మింగేస్తుంటే "ఆఁ...బుజ్జి-బుజ్జిగాడి కేమయ్యిందండీ?" సూరీ తన ముఖములో ఆ కృతను, ఆశ్చర్యాన్ని చూపిస్తూ ప్రశ్నించాడు.

"మరేమో బుజ్జిగాడు...బుజ్జిగాడు" రావు చెప్పడానికి తడబడుతూంటే "అబ్బ! సస్పెన్స్‌లో పెట్టి చంపకా వెందుకు రావ్! అసలు బుజ్జిగాడికి ఏమైందని అడుగుతూంటే? వంట్లో బాగోలేదా" కుర్చీలోంచి లేచి లేచి పోయి పెడలోంచి బయటికి లాక్కుంటూ మెడ ముందుకు చాచి కంగారుగా ప్రశ్నించాడు.

"ఏమో... ఏమయ్యిందో! అలా గంటనుంచి ఒకటే పోరట! గుక్క తెరిపిలేకుండా ఎడుస్తున్నాడట! నిర్మల పోను జేసింది."

"ఉదయం మీ రొచ్చేముందు బుజ్జిగాణ్ణి ఎగ్జామిన్ చేశారా?"

"హీవజ్ ఆల్‌రెడీ. వో పెంప రేడర్-నథింగ్. సరదాగా ఆడుకుంటున్నాడు. ఆకస్మాత్తుగా ఏమయ్యిందో తెలీదు! ప్లీజ్ సూరీ. మీరు కొంచెం నా ఒపీని లుకాప్టర్ చేస్తూండండి. బుజ్జికేమయ్యిందో చూసి ఒక్క అర గంటలో తిరిగి వచ్చేస్తా."

"ఆల్‌రైట్, దాని కేముంది. ఇప్పుడు నా వార్డ్‌లో సీరియస్ కేసులు కూడా ఏమీలేవు. నే వెళ్ళి ఆక్కడే కూచుంటాను లే" ఆఁ... క్వార్టర్స్‌కి చేరుకోగానే బుజ్జిగాడు ఎలా వున్నాడో పోను జెయ్యండి. మీకొకవేళ సాధ్యం కాకపోతే హాస్పిటల్‌కి తీసుకొచ్చేయండి. పేషియాట్రిషన్ మూర్తి గార్కి చూపించవచ్చు."

"ఆఁ ఇఫ్ యు డోంట్ మైండ్ డాక్టర్. మీరు మూర్తి గార్కి పోను జేసి వుండండి ఎందుకైనా మంచిది. ఒక వేళ బుజ్జిగాణ్ణి ఆయన చూడవలసిన పరిస్థితి ఏర్పడుతుందేమో!"

"ఆల్‌రెడీ డాక్టర్. అదర్‌వైజ్. మూర్తి గార్ని మీ తోనే క్వార్టర్స్‌కి తీసుకు వెళ్ళకూడదూ?"

"ఆఫ్‌కోర్స్! బట్. ఆయనిప్పుడు రిజిస్ట్రార్ది ఆఫీసులో వున్నారు. ఆయనను పిలుచుకురావడం, వెళ్ళడంతో ఆలస్యం అయిపోతుంది. అందులోనూ ఆయన అక్కడ క్వార్టర్స్‌లో ట్రీట్‌మెంట్ ఎలా ఇవ్వగలుగుతారు? దట్సాల్ అవసరంఅయితే నేనే బుజ్జిగాణ్ణి ఇక్కడకు తీసుకొస్తాను. మీన్‌వైల్... మూర్తిగార్కి హాత్రం మీ రీవిషయం చెప్పి, ఒ.పి లోనే వెయిట్ చెయ్యమని చెప్పండి. థాంక్యూ డాక్టర్." చెప్పి చేతిలోనున్న స్టెథస్కోపును పాంటు జేబులోకి కుక్కుకుంటూ మెడికల్ చెస్ట్ కిట్‌బాగ్ పట్టుకుని కంగారుగా బయటకు వచ్చి. స్కూటరు స్టార్ట్ చేశాడు.

బుజ్జిగాడు పెద్ద అలారంలా-గుక్క పెట్టి ఒకేటిదన సాపీగా పరిగెమలు పాడుతున్నాడు. వాడిని రావు రెండు చేతులలోనికి తీసుకుని, బుజ్జ...బుజ్జ...బుజ్జ...బుజ్జ...బుజ్జ...బుజ్జ... మూతి దగ్గిరకు జేసి, అందులోంది నాలుక ఆడిస్తూ డోలకొడుతూ లాలన చేస్తున్నా ఆ ఏడుపు ఆగలేదు.

"ఏమిటో! వెధవ! పెంక పుటరు! ఒక్కడి పోరు! ఎన్ని విధాలుగా ఊరుకో బెడదామన్నా ఊరుకోడం లేదు!" సహనంకోల్పోయి విసుక్కుంది నసీల, ఉయ్యాల తొట్టిమీద వున్న

నాగుమల్లి

గిలక కాయలను 'టప-టప-టప-టప-టప'...ఆడిస్తూ.

"ఆఁ...! పిల్లల్ని కనడం తెలుసు గాని-ఊరుకోబెట్టడం తెలీదు!

"బుజ్జిగాణ్ణి దుఃఖమీదపేసుకుని, అటు ఇటు ఊగుతూ తోకూతూ నిర్మలను కన్నెర్రజేసి చూశాడు రావు.

బుజ్జిగాడు తను ఆలాపిస్తున్న రాగంలోని సరిగమలను స్ట్రిక్ట్‌లీ ఆబర్వ్ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంకా దీర్ఘంగా రాగాలు తీస్తున్నాడు.

"నే వొక్క తెనే కన్నట్టు చెబుతారేమిటి? మీరు బుజ్జిగాడికి తండ్రికాదా? మీకు మాత్రం పిల్లల్ని ఊరడించడం తెలుసేమిటి?" బుజ్జిగాడి ఏడుపు మాని పించడానికి అంతపరకూ ప్రయాస పడిన నిర్మల మనస్సు బాధపడడం తోనే అసహనంతో ఏదో అనేసింది.

"అబ్బ! మాటంటే ఎదుటమాట చెప్పడమేగాని, ఆమాట ఎందుకన్నావో అన్నది ఆలోచించుకోవు! తల్లివిఅయి బుజ్జిగాణ్ణి ఊరుకోబెట్టవలసిన బాధ్యత నాదా నీదా?"

బుజ్జిగాడు రాగాలలోని ఆనందాన్ని ఆస్వాదించి అనుభవిస్తూ ఇంకొంచెం స్పీడు నందుకున్నాడు.

"అబ్బ! మీ ధోరణి మీదేనా, నా మాటేమైనా వినుపించుకుంటారా? ఎప్పుడూ శ్రీఅసమర్థతను చేజక్కించుకుని మాటలతో చురక లేద్దామనే! తల్లిగా నేను, బుజ్జిగాడి ఏడుపు మాని పించడానికి చెయ్యవలసిన ప్రయత్నాలన్నీ చేశాను. ఇక డాక్టరుగా మీరున్నారుగా. అలా కబుర్లు చెప్పడమేనా పరీక్షచేయడ మేమైనా వుందా!!"

"ఏం పరీక్ష చేయమంటావ్! నా మొఖం-ఇలా గింజుకుంటూంటే!" బుజ్జిగాణ్ణి నిర్మలకు అందించాడు రావు.

"పాలు పట్టించాలా?"

"త్రాగడం లేదు."

"ఏపీపు అయినా కుట్టిందేమో?"

"అదీ చూశాను. ఎక్కడా శరీరం ఎర్రగా లేదు."

"ఉదయం విరోచనం అయ్యింది కదూ-"

"అయ్యిందండీ-"

"యూరిన్?"

"రెండుమూడుసార్లు పోశాడు. కడుపులో నొప్పేమీ కాదుకదా-"

పొట్టమీద వేళ్ళేసి చూశాడు రావు.

"ఏమీ, అలా టుఇంమీదవేసుకో." స్టెథస్కోపు తీసి బుజ్జిగాడి పీపుమీద పెట్టి ఎగ్జామిన్ చేసి. "లంగ్స్ క్లియర్ గానే వున్నాయే!" బబ్బు ఏమీ లేద న్నట్టు రావు తన అభిప్రాయాన్ని చెబుతూంటే, "మీడాక్టర్లకు పెకి ఏజబ్బూ కనిపించదు! బడ్ రిపోర్టులు. ఎక్స్‌రే రిపోర్టులలోనూ తప్ప. అసలసరంగా ఏదాపాలేకుండా ఎవరైనా ఏడుస్తారా?" బుజ్జిగాణ్ణి కుదుపుతూ విసుక్కుంది నిర్మల.

బుజ్జిగాడు సరిగమలలోని మాధుర్యాన్ని తరిచి చూస్తూనే వున్నాడు. తండ్రులు సవరిస్తూనే వున్నారు.

"అబ్బ! ఊరుకోరా బాబూ. ఉత్పుణ్యానికే ఎందుకలా ఏడుస్తావురా?"

"మీ పిచ్చిగాని, ఊరికినే ఎవరైనా ఏడుస్తారేమిటండీ! ఇదేమైనా మీ ఒ.పి కేసనుకున్నారా-లేని బాధను పుండని చెప్పుకుని, హాస్పిటల్ మంచం దాకా యించుకుని అమ్మబోదానికి!"

"అది కాదే...దంటే పిల్లలు ఒకేసారి ఊరికే కారణం లేకుండా ఏడుస్తుంటారు ఏవేవో జ్ఞాపకాలవస్తే!"

"మీరు పుస్తకాలలోని మాటలు

(మిగతా 5వ పేజీలో)

అపవాదాలు తప్పని ఆంధ్రకవులు

"పిల్లలమరి పినవీరన
కిల్లాలట వాణి! అట్టులేకాకున్నన్
దెల్లమగ నొక్కరాతిరి
తెల్లదెగలవారువరకు దెగలదే
కృతిన్?

ఈ పద్యము చిరకాలంనుండీ సాహితీ ప్రపంచంలో వ్యాపించి యున్నది. ఇది జైమినీ భారత గ్రంథకర్త అయిన పిల్లలమరి పినవీరుని గురించి పుట్టిన పద్యము. ఇందులో "పిల్లలమరి పినవీరన కిల్లాలటవాణి?" అనడంలో ముఖ్యంగా 'ఇల్లాలు అన్న శబ్ద ప్రయోగంలో' ఏమిటొచిత్యం ఉన్నదీ ఈ పద్య రచయిత గమనించలేదో మరేమో? ఆ పద్య రచయిత ఇప్పుడువనకు కానరాడు అడుగుటకు. వదుగురాడిన మాట పాటి మైన చెలామణీ అగుచున్నది. పరిణామంగా మహాకవి కీర్తి పాడైనది. దీనికి సమర్థవంతంగా ఒకకథకూడా సృష్టి అయినది. ఒకేరాత్రిలోపల పినవీరన జైమినీ భారతము రచించి ముగ్గురు సతులో 'వాణి నారాణి' అన్నారనీ, వండితులు ఆ సతులో ఆడిపెందగా నవరత్న ఖచిత కంకణములు వివదిస్తూ ఆ భారతి 'ఔను, అన్నట్టు పలికినది. అనీ ఆకథ వ్యాప్తికి వచ్చినది. ఈ విరుదము అంతగట్టుటలో మహాకవిని పొగడినట్టూ, తెగడినట్టూ కూడనిదానంగా పరిశీలించిన కనబడక పోదు. ఇటువంటి కందు లేక పద్యము మనకెనుగు సాహితీ సవ్వలు అయిన అనేకులు కవులకు తగిలినట్లు చెప్పబడే కథలు అనేకములున్నవి. అందులోని బాధే ఈ పినవీరభద్ర కవితూడా.

దీనికి అనుగుణ్యంగా ఈ కథా ఖండంలోని కవులు కొందరు పైతము "వాణి నారాణి అంచు సవాలుగొట్టి" పినవీరకవి నట్కు పెలదికి మగడన్న గండపెండేరంబు పుల్లుమనియె"ఇత్యాదిగా ఆయనను, ఆయన సాహితీ పటిమను క్షామిస్తున్నట్లుగా పద్యాలు చెప్పినారు. కాని అంధానుకరణ క్రమంగా కీర్తిస్తూ శాస్త్రీయ, చారిత్రక, ఔచిత్య విదూరత్వాలు అధిక ప్రాధాన్యత పొందుచున్న ఈ కథాఖండంలో విశ్వ దళ్ళవు విమర్శకాత్ములూ పరిశోధకులూ అయినవారు పైతము నానాటి పదన్నుల్లో పినవీరన ప్రకంపనలో 'వాణి నారాణి', అని ఆ కవి స్వయంగా అన్నట్లుగానే ధ్రువీకరిస్తూ ప్రచారంగావుతున్నారు. ఇది యథార్థ పరిశీలనాదృష్టితో చూచే వారికి ఆశ్చర్యంగా ఉన్నది. ఈ విమర్శకులూ కవిత్వపు సంపూర్ణ ఔచిత్య విచారము ఎరిగిన వారే అయివుండ డమూ కేదహేతువే అగుచున్నది.

ప్రస్తుతము ఈ వ్యాసమున ఒక పినవీరనే గురించిటే నా అభిప్రాయములను సాహితీ మూర్తులకు నివేదనము తెలుపుకొను దృష్టితో మాత్రమే నివేదించుచున్నాను.

ఈ 'వాణి నా రాణి' అన్నది ఏ గడియ బుట్టినదో నిరాటంకంగా వ్యాపించి స్థిరపడినది. ఇందులో 'రాణి' అన్న శబ్దమును 'భార్య-ఇల్లాలు' అనే అర్థములో మాత్రమే గ్రహించుటయే ఇంతవరకు తెలిపినది. పినవీరన ఆ అర్థంలోనే అన్నాడు అని కాము విన్నట్లూ కన్నట్లూ పద్యములల్లి ప్రపంచం మీదకు పినవీరి వేయుట

గొట్టిముక్కుల కృష్ణమూర్తి

ధర్మము కాదు. పినవీరన లౌకిక జీవిత విధానమూ, అతని నిర్భీకత, కవితా ప్రౌఢిమలనుబట్టి, కల్పితమైనదేమో! అనిపించును. కవిత్వమే యోగముగా తనసిద్ధిపొందిన మహాకవులు లోకదృష్టికి రసికులుగా కనబడినవారు అనేకులు చరిత్రలో ఉన్నారు. రసికశబ్దము కూడా రస అనేశబ్దమునుండే పుట్టినది. రస శబ్దమునకు బ్రహ్మ అనే నిర్వచనము. రసుక రసికులు అంటే పరబ్రహ్మోపాసకులూ భావుకులూ అనే గ్రహింపవలసి తప్పును. ఆ విధంగా లోకానికనన్నదిన కవులజీవితములూ, రచనలూ పరిశీలించినచో రసికుడంటే కేవలం శృంగారలాలసుడు మాత్రమే కానట్లుగనే 'రాణి' శబ్దము కథకు ఒక గర్భితమైన పరమార్థ మున్నది. అని తోచుచున్నది.

'రాణి', శబ్దము 'రాజ్ఞి' శబ్దము నకు విశ్వతమున్నది నిర్వాదము. రాజ్ఞి శబ్దమునకు రక్షకురాలు, పాలకురాలు అని అర్థములున్నవి. ఇంక 'వాణి' అన్నశబ్దమునకు 'వన్యతే శబ్దార్థ ఇతి వాణి' వనశబ్దే వలుకబడినది. అనగాతలవాకిట నుండుదేవత వాణి. సరస్వతీదేవి అని అర్థము. పినవీరన అలా నా రాణి అన్నాడని అంగీకరించినను, వాణినారాణి, అంటే వాగ్దేవత నారాజ్ఞినాపాలకురాలు-నా రక్షకురాలు

యనారెడ్డి గారు.

అత్యద్భుతమైన కవితా శక్తికో పంమాన్ని చైతన్యవంతముగా తీర్చి దిద్దిన నవయుగ వైతాళికుడు వేమన అంటే అతిశయోక్తి ఏ మాత్రముకాదు కొంతకని నింకు ఖండలా వచ్చి అవ మానములను ఆటవెలదుల ద్వారా తన మాటలనే ఈటెలుగా జతపరిచి తుళ్ళిపోయిన సమాజాని కక్కుపోడిచి శస్త్రచికిత్స కావించిన వైద్య శిఖామణి యోగి వేమన.

వేమనసూక్తులు — ఉదాహరణకు కొన్ని సీసపద్యాలు చవిచూడుడు

కొండ అద్దమందు కొంచమై
యుండదా!
పేడదిన్న పుడుగు పెల్లమే
మెరుగురా!
దాతలేనియూడు దయ్యాలపేటరా!
చెరకురసముకన్న చెలిమాట తీపరా!
చెట్టుముదరినిచ్చి చిదిమినపోవునా
కాపులేనిదాని కాపురమడగరా!
మనసు విరిగేనేని మరియతుక
నేర్చునా!
నితరులెరగకున్న నీశ్వరుం
డెరుగడా!

అనునవి వేమన రచనల్లో కొన్నిలు!-

అస్పృశ్యతను ఖండిస్తూ వాడు కలికిన ఈ పద్యము సమంజసమై అగ్రవర్ణముల వారికి కనువిప్పుగా మన్నది.

మాలవానినేల మహిమీద నిందింప
నాడలు రక్తమాంస మొకటికాదె
వానిలోన పెలుగు వానికులంబేది
అని నిగ్గదీసి అడుగుచున్నాడు.

ఢిల్లీనుండిపల్లెవరకూవేమనపద్యాలు ఎరుగని వారంటూ ఉండరు. వీరి జన్మస్థలం చిత్తూరు జిల్లా కుంద్రగిరి వద్దగల మూగచింతపల్లి అనేగ్రామము మన కేంద్ర ప్రభుత్వములోవారు వేమన కవి త్రిశతాబ్ది జయంతిని పేదుకతో జరిపి, వారి స్మృతి చిహ్నంగా ఒక తపాలా బిళ్ళను విడుదల చేశారు. చెన్నైలో రేఖలు, పెలుతురు కాలువంటి కవితలనందించి ప్రజానీకము దెందములో మరువరాని స్థాన మాక్రమించుకున్న మహాకవి యోగివేమన కవితా ప్రతిభకు, భావనాశక్తికి వాహోహ్లు అర్పిస్తూ వ్యాసంముగిస్తాను.

మృదురు సృజిఘాలౌరికి సమిజయ
ముల్ కృపనేయుగావుతన్.
అని విజయ ప్రదానమే చేయు
మన్నారు. బ్రహ్మ వర్ణనలో
'పలుకుండొయ్యలి తోటి కూటములు
చెంపన్ దమ్మి కూటంబులో
పలుమూలల్ పనుకాల సౌఖ్యముల
కెందన్ రామి నొయ్యారపున్.
బాలయ లక్షన్ ముఖమండలిన్
బోలుచు నంబోజానసుందిత్వ.
భూతలనాథాగ్రణి నారసింహావనిత
నిత్యంబైన దీర్ఘాయువున్"

అని కృతి భర్తకు మాత్రమే ఈ త్రిమూర్తులనూ ఒకరు సంపద, ఇంకొకరు జయము, మరియొకరు దీర్ఘాయువు ఇవ్వప్రార్థింపి నాడు. కానితనకై ఏమీ అర్థింపలేదు.

తన ఉపాస్యదేవత - అదిశక్తి
భారదా మాతను
"ప్రణవ పీఠంబున మంత్ర వరం
వరలీ
గొల్వ నెద్దేవి పేర్లంగంబు!?
భావజ్ఞులకు 'వరా. వళ్ళంతి,
మర్మయా!"
పైబరు లేదేవి పర్ల వరణి!?
మహాకరకర పుస్తకవివంచినమంటి
తంబు లేదేవి హస్తాంబుజములు!?
తుందేందు మందార కుందళి
బృందంబు
తుంద మేదేవి ఆనందమూరి
కాంచినే దేవికాంతన గర్భతుక
పూర్వదంత కవాట విస్ఫుటమనోజ్ఞ
చంద్రకాంత శిరో గృహస్థ శ
విహార!
మమ్మహాదేవి వాగ్దేవి నవినుతింతు
అని భారదా రూపమున ఆ ఆదిశక్తి ప్రభావములకుతెవారములర్పించినారు. అంతేకాక ఈ గ్రంథ విఘ్నేశ్వర పరిసమాప్తికి అవికావీ, ఇంక ఏఇతర లౌకిక ఏలావాప్తికి కావీ ఆమెను ప్రార్థించలేదు. అనినుతింతు అన్నాడు మాత్రమే. నిజమైన భక్తుడూ తపస్వీ చేయునది అంతే. ఉచితజ్ఞ దేవదేవత తన ఉపాస్య దేవతా రూపమున ధ్యానించు నపుడందరూ, "...శ్రీ... దేవతా ప్రసాద సిద్ధ్యర్థం" అని మాత్ర మే సంకల్పింపుట లోక విదితమూ, ఆర్యోక్తముకూడా. అంతేకాక ఈ వివిధ దేవతాస్తుతులూ భారదాస్తుతికి గల తేడాలు చాలా ఉన్నవి. ఇవి విశదంగా చూస్తేనే కనబడునవి.

త్రిమూర్తులు అనబడేవాడూ త్రికాలాతీతులుగాదు. వారి భార్యలూ అంతే. వీరి పదవులూ స్థిరములు కావు. ఇటువంటి మప్పదిమూడుకోట్ల వివిధ దేవతలకన్న అతీతమూ అనాద్యంత

(మిగతా 5వ పేజీలో)

మహాకవి యోగి వేమన

త్వవిత్వం దైవదత్తం ఇది పరమ సత్యం. ఉదాహరణకు ఆది కవి వాల్మీకి. అదియునుగాక ఆంధ్రుల సైతము మహాకావ్యాలు బ్రాసినవారున్నారు. గ్రీకుదేశమునకు చెందిన మహాకవి హోమరు జూపిటర్ పుత్రిక మోనాను ప్రార్థించి ఆంధ్రదేశా అతనుపుగా తులియడ్, అను కావ్యాన్ని సృజందారు.

భారదా సంపన్నుడైన వేమన పుస్తక జ్ఞానము లేకపోయినా పనికి తుపకలంటి పద్యములను పలికించి, సామరజాతిని మేల్కొల్పిన మహనీయుడు.

సంపన్న రెడ్డికులంజున జన్మించిన ఈ సిద్ధ చిన్నవాటి సుండియే లోగలాలసలో ముగిగిశేలి, పదినగారి వలన గుణపాఠం నెద్దుకొని, అదృష్ట వశాత్తు శ్రీ లంబికా శివయోగివలన దీక్ష నైకొని యోగవిద్య నభ్యసించి. తత్వమేరిగి మూగనోముతో మూలకూర్చుండక, తాను సాధించినవిద్యను అనుభవించిన ఆధ్యాత్మిక రసాను భూతిని లోకులకు అందించిన "మర్మయోగి" యీ పల్లెటూరుకావు, ఈ నూతన ప్రవక్తకు గ్రామీణ జీవనమే పాడి, ఆంధ్రవాఙ్మయమున యీతని స్థానము ఎనలేనిది.

ఆంధ్రప్రదేశ పోలిమేరలు దాటి వ్యాపించిన కీర్తిగలిగిన తెనుగు కవులు ఒక రిద్దరిలో వేమనగూడ ఒకడన్న మాటకు- తిరుగుండబోదు.

వేమనపద్యాలు బాలమంది బలే పీయనులను ఆకర్షించినవి. ఫ్రెంచి, ఇంగ్లీషు, ఫ్యాటిన్ మొదలగు పాశ్చాత్య రంగములు తెక్కినవి. వేమన ఆటవెలదులు కొన్ని దక్షిణాది

నిమ్మలఅర్జునగౌడు

వివరిత వ్యాఖ్యానములకుబాలగు శాస్త్రము నాశ్రయింప లేదు.

ఇతని పద్యములన్నియు లోకోక్తులు:—

ఇందులో పరిహాసము దట్టము. మరుగు మర్యాదలులేని మోటువిధమున దిట్టము. అందుకే పాశ్చాత్యులు వేమన కవిత్వంపట్ల ముగ్ధులై ఇట్లు బాటినారు.

రామకృష్ణ పూర్వ కవి రూపమే వేమన, వేమన ఉపదేశకుడు, ప్రవక్త ప్రజాకవులలో వేమన ఒకటే మహాకవి, వేమన తన యుగ పురోగామి. వేమన ఒక తిరుగుబాటు కవి. అభ్యుదయ కవి వేమన తెనుగు కవులందరిలోను ఎక్కువ ప్రజాభిమానము పొందిన లోకకవి అని నొక్కివక్కాణించిరి.

వేమన పద్యములు ఎన్నిమార్లు చదివినా ఇంకా చదువాలనే యుండును.

ఆ పద్యములలోని చమత్కృతి, భావనాశక్తి, అర్థగాంభీర్యము పాఠకులను పదేపదేచదివించచేసి హృదయమును ఆకట్టుకొనును.

మచ్చునకి పద్యము—

అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు సజ్జగాను
కంచు మ్రోగినట్లు కనకంబు
మ్రోగునా?

అని సవాలు చేస్తున్నాడు వేమన గాడు.

ఎటువంటి కఠినాతి కఠినమైన సమస్యలనైనా అతి సులభం సుందరమైన పదజాలముతో అమృతధారలా వర్షింపచేస్తాడు. ఒక వేమన శతకము వెంటుంటే చాలు వందమంది సహృదయ రసికులకు ఆప్యాయతతో పలుకరించినట్లుగా వుంటుంది.

మిరపగింజజూడ మీదనల్లగనుండు
గొరికిజూడ లోన చురుకుమనును
పల్లమలగువారి సారమిట్టుండును
అని తుందివారి యొక్క అతణ
మును మిరప గింజతో పోల్చుచు
వేమనకే తగినది.

కస్తూరియట జూడ కాంతి నల్లగ
నుండు
పరిమళంబు మిగుల బరుగునెవుడు
గురువులైన వారి గుణములీలా
గురా!

అని పరమ సత్యమును వెల్లడించాడు.

గురువులైన వారు నల్లగు వన్నె తెల్లగున్నా అష్టవక్రమునీంద్రునిలా ఎనిమిది వికారములుకలిగియున్నా మనము మాత్రము మల్లెపూవులా గుబాళించి, పొరభాన్ని వెదజల్లాలి. కస్తూరి ఆకారములో నల్లనైనా దాని సువాసన సుగంధముకన్న మిన్నగా నుండును. గురువైనవారు ఎటువంటి వారైనా ఏ కులమునకు చెందినవారైన ఆకార వికారములతో పనిలేదు. కావలసిన దల్లా మంచి గుణము బోధ గురువులే కాని బాధ గురువులక్కర లేదు.

ప్రణవమెరాగనివారు భక్తుడె
ప్పుడు గాడు
జ్యోతి యెరుగనివారు యోగిగాడు
నిత్యమెరుగనివారు నిర్వాణి
కాదయా!
నిత్యదాతిరామ వినురవేమ!

నేను భక్తుడను. దేవి ఉపాసకుడను నేను తలచుకుంటే చాలు కోరిందల్లా వచ్చి నాముందు ప్రాలుతుంది. నాకా భగవంతునికి ఏ విధమైన తేడా లేదు అని తంబాలు పరికే లొంగ భక్తులు, దినమంతా గంజాయి గొడ్తూ అమాయకులను మోసగించి, జనాన్ని పెడదారి పట్టిస్తున్న సోమరిపోతులైన యోగులకు పై పద్యమొకటి చాలు. వారిని ఎడాపెడా వాయించి తరిమి కొట్టడానికి ఈ పద్యము నాటికీ నేటికీ ఎంతగానో ఉపయోగకరమై ఆధ్యాత్మిక రంగమున వేగుచుక్కలా వెలుగొందుచున్నది.

దాకివారు కోక పీకాకు పడగట్టి మైల బుచ్చి మంచి మనుపు చేయు బుద్ధి చెప్పువారు గుద్దినసేమిరా!

ఈ పద్యము నేటి విద్యార్థులకు చక్కగా ఉపకరిస్తుంది. విద్యాలయాలలో ఉపాధ్యాయుల పట్ల గౌరవ మర్యాదలు చూపక, పాఠము చెప్పినా వినిపించుకోక మందలించిన పంతుళ్ళపై ఎగురు దాడులు జరుపడం నేటి విద్యార్థులకు అలవాటై పోయినది. పై పద్యమే వారికి గుణపాఠము చెప్పేదిగా నున్నది.

ఈ నాటికి తెలుగువారి గుండెల్లో గూడు కట్టుకుని వున్న మహాకవి వేమన్న. బతికి వున్నవుడు అతని పద్యాలు సామన్య జనంలో ఎంతటి సంచలనము కలిగించాయో నేటికి అవి ఆంధ్ర కోటికి అంతటి చైతన్యాన్ని కలిగిస్తున్నాయి. తెనుగు కవితకు ఖండాంతర కీర్తిని తెచ్చి పెట్టినది వేమన్నే వీధి పక్షకు మూలదనం ఏదని ఎవరైన అడిగితే దోసిళ్ళకొద్ది ఎత్తి చూపగలిగేవి వేమన పద్యాలే అని అన్నారు ఒక సాహిత్య సభలో గేయ కవి సమ్రాట్ డా॥ సి. నారాయణరెడ్డి గారు.

అత్యద్భుతమైన కవితా శక్తికో పంమాన్ని చైతన్యవంతముగా తీర్చి దిద్దిన నవయుగ వైతాళికుడు వేమన అంటే అతిశయోక్తి ఏ మాత్రముకాదు కొంతకని నింకు ఖండలా వచ్చి అవ మానములను ఆటవెలదుల ద్వారా తన మాటలనే ఈటెలుగా జతపరిచి తుళ్ళిపోయిన సమాజాని కక్కుపోడిచి శస్త్రచికిత్స కావించిన వైద్య శిఖామణి యోగి వేమన.

వేమనసూక్తులు — ఉదాహరణకు కొన్ని సీసపద్యాలు చవిచూడుడు

కొండ అద్దమందు కొంచమై
యుండదా!
పేడదిన్న పుడుగు పెల్లమే
మెరుగురా!
దాతలేనియూడు దయ్యాలపేటరా!
చెరకురసముకన్న చెలిమాట తీపరా!
చెట్టుముదరినిచ్చి చిదిమినపోవునా
కాపులేనిదాని కాపురమడగరా!
మనసు విరిగేనేని మరియతుక
నేర్చునా!
నితరులెరగకున్న నీశ్వరుం
డెరుగడా!

అనునవి వేమన రచనల్లో కొన్నిలు!-

అస్పృశ్యతను ఖండిస్తూ వాడు కలికిన ఈ పద్యము సమంజసమై అగ్రవర్ణముల వారికి కనువిప్పుగా మన్నది.

మాలవానినేల మహిమీద నిందింప
నాడలు రక్తమాంస మొకటికాదె
వానిలోన పెలుగు వానికులంబేది
అని నిగ్గదీసి అడుగుచున్నాడు.

ఢిల్లీనుండిపల్లెవరకూవేమనపద్యాలు ఎరుగని వారంటూ ఉండరు. వీరి జన్మస్థలం చిత్తూరు జిల్లా కుంద్రగిరి వద్దగల మూగచింతపల్లి అనేగ్రామము మన కేంద్ర ప్రభుత్వములోవారు వేమన కవి త్రిశతాబ్ది జయంతిని పేదుకతో జరిపి, వారి స్మృతి చిహ్నంగా ఒక తపాలా బిళ్ళను విడుదల చేశారు. చెన్నైలో రేఖలు, పెలుతురు కాలువంటి కవితలనందించి ప్రజానీకము దెందములో మరువరాని స్థాన మాక్రమించుకున్న మహాకవి యోగివేమన కవితా ప్రతిభకు, భావనాశక్తికి వాహోహ్లు అర్పిస్తూ వ్యాసంముగిస్తాను.

అన్నయ్య అంటాడు- సాతే మాల్టెక్స్ చాలా రుచిగలవి అని
వాటిలో మాల్ట్ ఉందిగనుక!

రుచిగా ఉండే పసందైన మాల్టెక్స్ బిస్కట్లు
తీర్చానికి తేలిక. ఎన్ని తిన్నా ఇంకా మరీ మరీ
తినాలని పిస్తాయి. వానిలో మాల్ట్ వలన.
కానుక ఇవ్వబానికి ఆకర్షణీయమైన పాకెట్
లేక ఇంటి కొరకు విడిగా దొరుకుతాయి!
ఐ.ఎస్.ఐ. సీలుతో మాల్టెక్స్
బిస్కట్లు నాణ్యత
ధృవపరుపబడిన బిస్కట్లు.



మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి?



32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!

పిల్లల యొక్క పళ్ళు, ఎముకలూ పెరగటానికి పెద్దలకన్న రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజూ కమ్మని, రాస్బెరీ రుచిగల కాల్షియం-శాండోజ్ 4-6 బిళ్ళలు యివ్వడం చాలా. పళ్ళు గట్టిపడి ఎముకలు పటిష్టమవుతాయి. దానితోబాటు పాళ్ళకు విటమిన్ సి, డి, బి12 కూడా అందుతుంది.

ముఖ్య విషయం: కాల్షియం-శాండోజ్‌లో, మీ శరీరం దాన్ని ఉపయోగించుకుంటుందని డాక్టరు చెప్పే కాల్షియం గ్లూకోనేట్ ఉంది.

పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు,
కాల్షియం తీసుకోని వారికన్న
4 నెలలలో చాలా పొట్టివగా
పెరిగారని శాస్త్రీయ పరిశోధన
రుజువు చేసింది.

SANDOZ

కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి

బు జ్జి

(శివ పేజీ తరువాయి)

చెప్పకండి!" బుజ్జిగాణ్ణి ఉయ్యాల తొట్టెలో పడుండబెట్టి ఊపుతూతోకొడు తోంది నిర్మల ఏదో రాగం పాడుతూ.

ఉన్నట్టుండి రావు ప్రశ్నించాడు "బుజ్జిగాడు పైనుంచి క్రిందికేమి పడి పోలేదు కదా?"

"అబ్బ! మీకు హిస్టరీ చెప్పలేక తన్నుతానుకోండి. నాచేతుల్లో ఉన్న వాడు ఉన్నట్టుండి ఒక్కసారే ఏడవ తేము మొదలెట్టాడు."

"ఏమో, నీ మాటలు నమ్మడానికి వీల్లేదు. ఇవ్వాళ పనిమనిషి కూడా రాలేదు. నువ్వేమో లోపల పనిచేసు కుంటూంటే క్రెడిల్‌లోంచి క్రిందపడి వుంటాడు." ఊగుతున్న ఉయ్యాల తొట్టెనాపి, కాళ్ళు చేతులు తడిమి అంతా పరీక్షించాడు రావు, మళ్ళీ ఓసారి.

బుజ్జిగాడు గొంతు బొంగురోయిన నరే నాసాధన నేను మానుకోనంటు న్నాడు.

"అబ్బబ్బ! పెట్రోలు అరిటాకు నైవేద్యానికి పనికిరాదు! ఒ.పి లో కూచుని లజ్జ తొంపై మంచికి ట్రీట్ మెంట్ ఇస్తాడు—బుజ్జిగాడు ఎందుకు ఏడుస్తున్నాడో! పీడు దయాగ్నసిస్ చేయలేక పోతున్నాడు... ఏ మూర్తి గారినో పిలవకూడదటండీ!"

రావు అదే ఆలోచనలో పడ్డాడు.

అవును! తను తన జీవితంలో ఎందరి పేషెంట్లకని దయాగ్నసిస్‌చేసి వ్యాధులను సరిచేయలేదు! ఇప్పుడు తను ఒక్క చిన్న కేసును ఎందుకు క్యూర్ చెయ్యలేక పోతున్నాడు! అదీ తన ఓన్ కేసు! తన సొంత బుజ్జి గాడికి!

బుజ్జిగాడు ఎంతకష్టంమీద పుట్టాడు! మొదటి కానుపు!

పుట్టినవుడే దరిదాపు పది పౌండ్లు వున్నాడు!

ఎంత అందంగా వున్నాడని,

గెనకాలజిస్టు మిసెస్ శర్మ తన దగ్గరికువచ్చి, నిర్మలకు 'సీజేరియన్' చేయాలని చెప్పినపుడు తనెంత బాధ పడ్డాడు! తొమ్మిది నెలల నుండి ఎపుడు చూస్తున్న తన అమూల్యమైన కోరికకు ఇదా ప్రతిఫలం! అని ఎంతగా బాధపడ్డాడు! ఆ తరువాత, మిసెస్ శర్మ తెలివిగా ఆపరేషన్‌చేసి, బుజ్జి గాణ్ణి బయటకు తీసినపుడు తనెంత ఆనందానుభూతి పొందాడు! తను ఓ బిడ్డకు తండ్రి అయాడని. తనకూ ఓ బుజ్జిగాడు వున్నాడని అనుకుని తనెంత పొంగిపోయాడు! కృతజ్ఞతా పూర్వంగా 'బాలసారె' రోజున మిసెస్ శర్మకు కన్నీళ్ళతో "ఈ బుజ్జిగాడు...నువ్వు పెట్టిన బిక్ష." అని ఎలా చెప్పుకున్నాడు! "నీ కొడుకేమీ కాదులే...నా బుజ్జిగాడు!" అని నిర్మలతో ఎలా వాదించాడు!

అసలు బుజ్జిగాడు లేకుండాపోతే!
బుజ్జిగాడు తనకు దూరమైపోతే!
బుజ్జిగాడు తన్ను వదలిపోతే!
నో(...నో(...నో(!
ఇట్ మస్ట్ నాట్ బి హాపెండ్!!
మలేరియా రోగిలా వణికిపోయాడు రావు

ఒక్కసారి అత్రుతగా ఉయ్యాల తొట్టెలోనున్న బుజ్జిగాణ్ణి చూశాడు.

వాడు ఏడుస్తున్న ఏడుపు, తాను శరణిచదలుస్తున్న అవకృతికి స్వాగతం చెప్పినట్టయ్యింది తనలో తనకే ఒక్కసారి పిచ్చివాడిలా "బుజ్జీ!!" ప్రేమా ప్యాయాలతో ఆక్రోశిస్తూ ఆ పసివాడి బుగ్గలమీద తలవాల్చేశాడు రావు.

బుజ్జిగాడు ఆకేకవిని, ఇంకోడిగ్రీ రా గా న్ని ఉద్ధృతంచేస్తూ క్యూన్ పెంచాడు.

బుజ్జిగాడి బుగ్గమీద ముద్దు పెట్టుకుని తలపైకి ఎత్తాడు రావు.

అతని కళ్లలో నీళ్లనిండివున్నాయి.

ఆ పరిస్థితినంతా అగమ్యగోచరంగా-చూస్తున్న నిర్మల కళ్లు ఒక్కసారిగా కన్నీటిని బొటబొటా కార్చేశాయి.

"బుజ్జీ!" పిచ్చిగాఅరుస్తూ ఉయ్యాల తొట్టెలోంచి బుజ్జిగాణ్ణి రెండు చేతు లలోనికి తీసుకుని, గుండెలమీద వేసు కుని ఏడ్వటం మొదలెట్టింది. ఆ నిమి షంలో బుజ్జిగాడికి తనకు ఉన్నబంధం అనంతకోట్ల మైళ్లదూరమైనట్టుగా భావిందసాగింది. బహుశా అమెరికాలో జీవంలేని బుజ్జిగాడు చలన రహిత మైన బుజ్జిగాడు కనబడివుంటాడు. వాడే ఆపసు భయపెట్టి వుంటాడు! లేదా, డాక్టరైన తనబిడ్డే బుజ్జిగాణ్ణి అలా ఆఖరిసారిగా చూసుకున్నట్టు ఒక్కసారి పిచ్చిగా కేకవేసి, ముద్దు పెట్టుకోవడానికి ఒరిగినప్పుడు.. ఇక బుజ్జిగాడికి పుడియలు దగ్గరబడ్డాయి. ఇకవాడు బ్రతకడు అని అన్నైనా అను కుని భోదన ఏర్పిచుంటాలి!

మమతను, వాత్సల్యాన్ని కన్నీటి రూపంగా మలచుకుని బుజ్జిగాణ్ణి గుండె లకు అతుకుంది.

కనీసం తనతల్లి అశ్రువులనైనా అవడానికి తన ఏడుపు చాలించాలన్న విషయం గ్రహించినట్టు ఇంకా అలాగే గీ-పెడుతూన్నాడు బుజ్జిగాడు.

రావు కర్చీఫ్‌లో కళ్లు వత్తుకుంటూ హోనుదగ్గరకువెళ్లి రింగ్ చేశాడు-తను బుజ్జిగాణ్ణి హాస్పిటల్‌కు తీసుకొనివెళ్లు చున్నట్టు, పేడియాట్రిషన్ మూర్తిగార్ని ఒ.పిలో ఎదురుచూస్తూంటామని.

* * *

బుజ్జిగాడి హిస్టరీ అంతా ఒకరి తరు వాత ఒకరు చెబుతూన్న డాక్టర్ రావు. నిర్మలాద్యంతాల ముఖకవళికలు వడిలి వున్నాయి.

పేడియాట్రిషన్ మూర్తిగారు ఆ బుజ్జిగాడు ఏడుస్తున్న బిరాకులోనే, శాంతంగా అంతాపని ఒక్కసారి నవ్వు తున్నారు. ఉన్నట్టుండి "సాయంత్రం గ్రైప్‌వాటర్ ఎన్నిగంటలకిచ్చారు?" ప్రశ్నించాడు నిర్మలను.

"ఇంకా ఇవ్వలేదండీ-నా ర్మి ల్లీ ఎవ్రీ సిక్స్ హవర్స్ రెగ్యులర్ ఇంటర్ వల్స్‌లో ఇస్తుంటాను. మధ్యా హ్నం పన్నెండు గంటల కిచ్చాను. సాయంత్రం ఆరు గంటలకు డ్యూ వుంది." చెప్పింది నిర్మల.

"నవ్...దటెమేస్ టిస్లీ పోర్ట్ క్లాక్." అన్నాడు రావు.

"ఈజిట్ ?!" నమ్మలేనట్టుప్రశ్నిం చాడు మూర్తిగారు.

అంతా అటోలా చూశారు మూర్తి గారి ముఖంలోనికి.

"రెగ్యులర్‌గా మీరు సిక్స్‌హవర్లీ గ్రైప్ వాటర్ ఇస్తున్నారు-మెడికల్ కేస్ నను సరించి. పాపం బుజ్జిగాడి పొట్టేమో దానివని అది చేసుకుపోతూ రెండు గంటలు ముందుగానే ఆకలి ఆకలి అని ఇవ్వాళ ఏడుస్తోంది-" నవ్వుతూ అన్నారు మూర్తిగారు.

"అది ఆకలి కాదండీ, నేను పాలు పట్టినే క్రాగలేదు." చెప్పిందినిర్మల.

"అవునండీ. అవి పాలని వాడికి మాత్రం తెలీదూ! అందుకనే క్రాగ లేదు. వాడికి కావలసింది పాలు కావండీ, గ్రైప్‌వాటర్. బొజ్జగాడూ వాంట్స్ గ్రైప్ వాటర్!" జేబు లోంచి ఐదురూపాయలనోటు నోదాన్ని తీసి హ్యూనుకిచ్చి, కాంటీన్‌నుంచి ఓ గ్రైప్ వాటర్ బాటిల్ త్వరగా తీసుకు రమ్మని చెప్పాడు.

* * *

మూర్తిగారే గ్రైప్‌వాటర్ కార్కు తెరచి, ఆ బాటిల్‌తోనే బుజ్జిగాణ్ణోట్లో పోశారు.

నాగస్వరం ఊదితే నాగుపాము కన్ను మిన్నులు చాలించి శాంతితో ఆనందంగా పడుగవిప్పి నాట్యం చేసి నట్టు...

బొజ్జగాడు... ఆ దే. బుజ్జిగాడు ఏడుపుమాని గ్రైప్ వాటర్ సీసామీద తన బుజ్జిచేతుల్ని అప్పి, తనక్రాగడం మొదలెట్టాడు.

మూర్తిగారు తన చేతుల్ని బయ టకు తీసేశారు.

రావు, నిర్మలా హృదయాల ఆనం దం వర్ణింపదానికి "ఆనందం" నవలా రచయిత వలంగారే అక్కడ గనుక వుంటే ఆనందం రెండో భాగాన్ని కూడా వ్రాసివుండేవారు! "ఒక స్త్రీతన భర్తను వదిలి, పరపురుషునిలో లేచి పోవడం అది ఆ స్త్రీకి ఆనందం.అది తప్పు అనడంలో నీకు, నాకు, ఈ సమాజానికి అధికారంలేదు. అలా తన భర్తను వదిలి పరపురుషుడితో వెళ్లడం అనేది అది ఆమెకు కలిగే ఆనందం" అని వ్రాసిన వలంగారే, నిర్మల తన సహజమైన వనుబాలు సైతం పట్టిస్తేనే బుజ్జిగాడు త్రాగలేదుకదా- కృత్రిమ మైన గ్రైప్‌వాటర్ త్రాగడంలో అది వాడికి ఆనందమేమో! అది త్రాగుతూ ఏడుపును దిగమ్రింగుకున్న ఆ బుజ్జి గాణ్ణి చూస్తూ ఆనందపడ్డాను ఆ తల్లి దండ్రుల ఆనందం, విశంగా అక్కడ వలంగారు గనుక వుండివుంటే ఏ విధంగా వర్ణించే వుండేవారో గదా! ఆ ఆనందాన్ని మనమూ చదువుకుని, ఆనందించి వుండేవాళ్లం గదా!

ఆనందంలో బుజ్జిగాడిమీద పెట్టు కున్న ఆశలతో నిర్మలారావులిద్దరూ వాడి బుగ్గల మీద ఒకేసారి ముద్దులు కురిపించ సాగారు.

బుజ్జీ! నువ్వెంతి అమాయకుడివిరా!
బుజ్జీ! దా(!రా(...!
రారా బొజ్జిగా-నాచేతులలోనికి రా!
ఊ(...రావూ(...నీ బు గ్గ లు కొరికేస్తాను!

ఏడిస్తే గ్రైప్‌వాటర్ నోట్లో పోసేస్తా!
బుజ్జీ!
చీ(...బోసినోరు!
కం-బుజ్జీ-కంటామీ!
ఆహానాబేటా—ఆహా!
బుజ్జీ బేటా-ఆహా
ఫీట్(...!
చీ(...!బొటుకిం-పేకావ్!
వెధవ! నవ్వుతావూ!
ఒరేయ్ నీ నవ్వేరా నన్ను చంపేసింది!

నీ నవ్వులోనే లోకమంతావుందిరా!
మరి ఏనుంది-రా బుజ్జీ!
సాయంత్రం ఆడుకుందామా!
ఓరే బుజ్జీ... టా టా!
టాటా.....బుజ్జీ!!

మహిళోద్ధరణకునటరాజన్ సేవ

—ఎస్. ఆర్. కోటేశ్వరశర్మ

అనేక భారత సంఘ సంస్కర్తలు మహిళోద్ధరణ విషయంలో అనేక రకాలుగా కృషిసల్పితే, కేవలం కలం ద్వారా నిశితవిమర్శలతో,అద్భుతరచన లతో మహిళోద్ధరణకు పాటు పడిన వ్యక్తుల్లో కె.నటరాజన్ ప్రథమశ్రేణిలో నిలుస్తారు. ఈయన మద్రాసునందు 1868 సంవత్సరంలో జననమొందారు.

ఉన్నతవిద్యను అభ్యాసంచేసి మేధా విగా చిరత ప్రాయానినే ప్రఖ్యాతి పొందారు నటరాజన్, ప్రతిభతో ఉన్న తోద్యోగాలను కూడా లెక్కచేయక, ఆర్థికంగా ఎక్కువ రాణింపని పత్రికా రచనను చేపట్టారు. కొద్దికాలంలోనే ఆనంతమైన అనుభవాన్ని పేరును ఆనాటి భారత పత్రికా రచన రంగంలో సంపాదించారు.

బొంబాయినుండి వెలువడే "భారత సమాజ సంస్కర్తి"అనే పత్రికకు సంపాదకుడుగా పనిచేసి, సమాజ సేవయే జీవిత పరమార్థంగా ఎంచారు.

పత్రికా సంపాదకుడిగు కాకపూర్వం యోవనంలో మద్రాసునుండి వెలువడే "హిందూ" ఆంగ్ల దిన పత్రికలోను, వివిధ పత్రికల్లోను భారత మహిళలకు జరుగుతున్నఅన్యాయాలను పేర్కొంటూ నిశితమైన వ్యాసాలను నటరాజన్ వ్రాశారు. స్త్రీల పరిస్థితిలో వారి అభివృద్ధికి ప్రతిబంధకాలుగా తలంచి, స్పష్టంగా బొంబాయినందు గృహాలను నెలకొల్పించి, తను పరిశీలించేముకొని ఆయా గృహాయజమానులకు తమ స్త్రీ సంతానానికి విద్యావసరంగూర్చి వివరి పర్చి, స్త్రీ పక్షపాతి పెంపుజేశారు. బొంబాయి, మద్రాసు, బెంగళూరు మొదలగు దక్షిణ దేశంలోని ప్రధాన పట్టణాల్లో స్త్రీ విద్యావసరం గూర్చి టీర్పులు వ్యాసాలు రాసి,వ్రాసి మేగాక,మహిళా పక్షపాత సమాజ శ్రేయస్సుకు ఎంత ప్రధానమైందో వివరించేవారు.

నటరాజన్ తన మిత్ర బృందంతో కలసి సనాతనులను సహితం ఒప్పించి, వారి వారి దాలికలను పాఠశాలలకు పంపేలా చేశారు. నటరాజన్ రచన పాటవం, ఉపన్యాసాలు, వ్యక్తిగత వర్చలు ఆనాటి భారత స్త్రీ విద్యా వ్యాప్తిలోనికి ఎనంగా తొడ్పడ్డాయి. తక్కువ పరిశ్రమ ఫలితాల్ని ఇసంగాయి.

భారత దేశంలో ఇరువదవ శతాబ్దపు తొలి భాగమందు సంఘ సంస్కరణ సమాజసేవ,సంఘంలో భారతమ్యాలను రూపుమాపడం మొదలగు వాటికి పరి మితమై వుండేవి. నటరాజన్ వితం వునర్వివాహ సమస్యను ప్రధానంగా స్వీకరించి, భారత మహిళల జీవితం బంగరుబాలు కావాలని నిర్విరామంగా కృషి సల్పారు. ఇందుమూలాన అనేక విధాలుగా కష్టనిష్ఠురాలకు నటరాజన్ లోనైనారు. అయినా దృఢసంకల్పంతో చేపట్టిన సమస్యా పరిష్కారంకోసం అహోరాత్రాలు శ్రమించారు.

"స్పెక్టేటర్" అను ఆంగ్ల పత్రికను కూడా సంపాదకుడుగానిర్వహించి, భారత మహిళోద్ధరణకు బదు దశాబ్దాలపాటు తన కలాన్ని వినియోగించారు నట రాజన్. ఆనాడు వెలిన్న సంవత్సరా లందు మద్రాసు, పీ ఆ పూర్, బొంబాయి కిర్వాలు, అహ్మదాబాదు మొదలగు నగరాల్లో జరిగిన సమాజ సంస్కరణ సమావేశాలకు అధ్యక్షత వహించి, భారత సమాజోద్ధరణలో ముఖ్యంగా స్త్రీజనోద్ధరణలో అపార మైన సేవచేశారు.

బొంబాయి రాష్ట్ర సంఘ సేవా సమాజ్ సమాజ సేవా సంఘం, ప్రముఖ పారసీల సంస్థ, బాల బాలి కల సహాయసంఘం మొదలగు వాటి యందు ప్రధాన సభ్యులుగా నటరాజన్ పుండుటలేగాక, ఆయా సంస్థలు అభి వృద్ధి గావడంకోసం అనవరతం కృషి చేశారు.

నటరాజన్‌యొక్క సేవలను ఆనాటి భారత సమాజమేగాక, ప్రపంచంలోని పలుదేశాలు గుర్తించాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలందలి "చికాగో విశ్వవిద్యాలయం"వారు నటరాజన్‌ను 1902 సంవత్సరంలో ప్రత్యేకంగా ఆహ్వానించి"హెచ్.డి."ఉపన్యాసాలు ఇప్పించారు. అమెరికా సంయుక్త రాష్ట్రం గూర్చి, ప్రజలుగూర్చి తాను పొందిన భావాలను అనుభవాలను వివరించేస్తూ"ఆవర్ ట్రిప్‌టుఅమెరికా" (మా అమెరికాయాత్ర) అను అమూల్యమైన గ్రంథాన్ని వ్రాశారు భారత మహిళోద్ధరణయే జీవితంలో ముఖ్యంగా ఎంచి, ఎనలేని కృషిచేసిన నటరాజన్ 1948 లో అస్తమించారు.

అపవాదాలు తప్పని ఆంధ్రకవులు

(శివ పేజీ తరువాయి)

మూర్తి అయిన అదిశ కినేమో 'అవి నుతింతు' అనీ త్రిమూర్తులను మాత్రం కృతిపతులుమాత్రమే కావలసినవి, ఇప్పుడనీ. అన్నాడంటె పినవీరన యొక్క లౌకికసౌఖ్య నిర్లిప్తత ప్రక టిత మగుచున్నది. అంతేకాక మాతృ దేవి అయిన జగన్మాత కొడుకు అడుగ కున్నను వాని ఆకలిదప్పులుస్వయము గానే గ్రహించి అడుకొంటుంది. అట్టిదే మాతృదేవి. ఇక భక్తుడైన శిశువు తల్లిపట్ల వినయముగ ఉండిన వానికి కావలసినది ఆ తల్లియే నమ్ము తూన్నాను. ఇది యథార్థము. అందుకే

"ఆడుగనిదమ్మయైన నిడదంచు
వచించెద రేమిమాటలో?
అడిగిన పెట్టుటేమిపుసః మమ్మయె
కావలెనేమిః ఎందునున్
అడుగగ నోరువాని శిశువాకలి
దప్పులు తా స్వయంబుగా
నెరవర గ్రహించి తీరినినే గదః
"మాతృ" పదంబు సార్థమౌ!

అని ఒక ఈనాటి కవివాక్కొన్నాడు అంతేకాక యాదేవి సర్వభూతేషు మాతృరూపేణ సంస్థితా నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః" అనీ, యావర్ణరూపిణీ విద్యా, నామ కర్మాత్మకావరా; త్వమైతత్ సృజ్యతే సర్వం, పాల్యతేచ తథైవచ, సృష్టి స్థితికరీ చైషా సర్వ ప్రళయకారిణీ నిరంజనస్య దేవస్య నామరూప విధాయనీ. బంధాద్విముచ్యతే సర్వం త్వమైవగిరి కన్యకా, త్వమాద్యానంత శక్తీనాం ప్రవాహో జయతేత్వయా, యాస్యతా పూజకాధ్యాతాయోగినామపి సిద్ధిదా. త్వయా సిద్ధా పరంకార్యాధ్యా భవంతి నిజకర్మణా, సాతువ్యా సర్వ మంత్రాణాం, అమృతా సిద్ధిదాయనీ. బ్రహ్మాండం భేదయంతీ, వివిధ సుర నరాం తస్వియంతీ, ప్రమోదైః ప్రీతా సంధీ పయంతీ నిజజన వితతాపద్భిరై: ప్రేరయంతీ వర్ణాన్ దేవానయంతీ దితిసుతదమనీ సాన్యహంకార కర్త్రీ చేత్రీ తస్వైవ జాతం స్వరచిత తనుః మోహయేల్ జాగజాతం మృత సంజవనీ శంభో ప్రసాదాత్ శ్రీప్ర సిద్ధిదా.....)" అన్న ఉత్కీలన మంత్రాధారంగా ఆ పరాశక్తి అన్ని మూర్తులలో ఆరాధ్య సాధ్యమై ఆశ్ర యుల నాదరించునది. ఆ రూపంలోనే కారదామాతను తల్లి అనీ, రక్షక రాలు, పాలకురాలు అనీ పినవీర భక్తుడు భావించినాడు కనుకనే 'వాణి నా రాణి' అన్నాడు. ఇక్కడ శబ్ద ధ్వని గ్రహింపవలెనే కాని వర్ణ సమ్ము దాయ మాత్ర శబ్దములనే కాదు.

పినవీరన యింత దేవీ పారమ్యు డైన ప్రపంచమందు ఆ విధంగా వేద భాషా ప్రవచనలలో కనబడ లేదు. అందుకే లోకపు తీరూ, పోక డలూ తెలిసిన వాడు కనుకనే ఆ తల్లి ఆరాధింద వలెనన్నా విఘ్న వినాయ కులు కారసిద్ధులుని వినాయకునే ఆదిలో ఆహ్వానించ ముందు గానే

"తొలు మ్రొక్కులిగాను వేల్పు గొల్తు శశక్తుర్కోటిన గోటిరట త్కుల భూషాంకిత గాత్ర గాత్ర మర సంఘ స్తోత్ర వేణానిర ర్గళ జాతా శకట ప్రధాన ఖటీ వీరంగ ద్విరే పాలికా కవితాలోల విదాన చారు హరి దుక్ ప్రాలంబు లంబోదరున్ అని, వర్ణిస్తూ తూడ 'లంబోద రున్' అని అనక పిలుచ లేదు. వినవీరన నాకునూ సమాజంలో పాలకా యంత్రాంగంలో, నేడువలెనే అమా యకులకు అత్యుగా విప్పువాయ: జూ నవగ్రహ పీడలూ పీడుగు చేతుల య్యాల పోట్లు వుండి, యుండును. అందుకే తనఆవేదనను లంబోదరున్ బొజ్జయ్యలకు గొల్తునన్నారు. పాపం.

ఈనాడు అందాను కరణకు ఆస్కారం లేదు. వ్యక్తిని బట్టి, అతని అంతస్థును చూచి వివేయమును నిర్ణయించి వ్యాఖ్యానించే రోజులకు తుది దశ వస్తున్నది. కనక సాహితీ విమర్శకులు స్వకీయ విశ్వాస విశ్వా సాలు విడనిపెట్టి ప్రాచీన మహా కవుల వల్ల వ్యాప్తమైన అపవాదుల పూర్వాపరముల మూలము ముట్టగా పరిశీలించి యువక సాహితీలోకము నకు మార్గ చూప అవసర మెంతో ఉన్నది. అదే వ్యాసరచనలో నా అభ్యర్థన.



మీరు
మీ రిక్షాకి ర్యాలీ
ఇంజన్ ఆర్‌టి 35
బిగిస్తే బాగుంటుందని
అనుకుంటున్నారా?



అయితే అది సాధ్యమే మరి.

ర్యాలీ ఇంజన్ ఆర్‌టి 35, రిక్షావాళ్ళ స్థితిగతుల్లో ఎంత శీఘ్రమైన మార్పుల్ని తెస్తుందో చూసి సంతోషించి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు రిక్షావాళ్ళకు, జాతీయం చేయబడిన బ్యాంకుల ద్వారా, ర్యాలీ ఇంజన్ ఆర్‌టి 35, రిక్షాలకు బిగించుటకే నిమిత్తం వాళ్ళకు తేలిక వరతులపైన వెంటనే అప్పు యిచ్చే ఏర్పాట్లు త్వరలో చేయబోతున్నారు మీరు కూడా తలుచుకుంటే, ఈ అదృష్టవంతులైన రిక్షా వాళ్ళలో ఒకరు కావచ్చు. పూర్తి వివరాల కోసం మీవాళ్ళ కలుసుకోండి—

ర్యాలీ ఇంజన్ విక్రేత:
సూర్యా ఇంజనీరింగ్ కంపెనీ,
రెళ్ళ స్ట్రీట్, శ్రీకాకుళం
కృష్ణ సత్యా ఎంటర్‌ప్రైజెస్,
వెంకటరత్నపురం, కాకినాడ
లార్వెర్ ఎంటర్‌ప్రైజెస్,
ప్లాట్ నెం. 16, కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి బిల్డింగ్స్, బేగంపేట, హైదరాబాద్
వెల్కమ్ హోటల్ ఎదుట, గాంధీనగర్, విజయవాడ
ఆర్కో ఎంటర్‌ప్రైజెస్,
గాంధీనగర్, నెల్లూరు
ఆనంద్ ఎంటర్‌ప్రైజెస్,
ఎస్ ఆర్ ఆర్ బిల్డింగ్స్, అనంతపూర్

ర్యాలీ ఇంజన్ RT35

ర్యాలిస్ ఇండియా లిమిటెడ్,
అడ్వర్టైజింగ్ డివిజన్, 21, కెథెడ్రల్ స్ట్రీట్, మద్రాసు-400 006.

U RE 3 TEL